# ఎవరు పంపిండ్రు మా కుటుంబానికి సాయం చేయమని మీ రుణం మర్చిపోలేం

**-గుల్లపు మచ్చేందర్‌కు కృతజ్ఞతలు తెలిపిన సంజీవ్ కుటుంబం**





**నారాయణఖేడ్ జనవరి 19 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా జిఎంఆర్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుల్లపు మచ్చేందర్ తెలిపారు. సోమవారం మనూర్ మండల కేంద్రంలోని ఎస్సి కాలనికి చెందిన సంజీవ్ వెన్ను ముఖ ఆపరేషన్ కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో దాతల ఎదురుచూపు కోసం ప్రజా సంఘాలు ఆదుకోవాలని పిలుపు రావడంతో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ హుటా హుటిన సంజీవ్ కుటుంబానికి భరోసానిస్తూ ఆర్థికంగా కొంత సాయం అందించి అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా సమాజానికి, పేదలకు, విద్యార్థులకు సేవలందించటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సేవల్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. ఫౌండేషన్ ద్వారా లబ్ధి పొందిన సంజీవ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎవరు పంపారు తండ్రి మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని మీ సాయానికి మీ రుణం మర్చిపోలేం తండ్రి అని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.




మంగళవారం 20 జనవరి 2026 పేజీలు : 10

# ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తాం

- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత బిఆర్ఎస్
- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న మెదక్
- వచ్చే ఎన్నికల్లో మీరే ఓట్లు వేసే విదంగా అభివృద్ధి చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం
- రూ 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



2

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

**- అంగన్వాడి, పాఠశాల టాయిలెట్లు తప్పనిసరిగా వాడుకలోకి తీసుకురావాలి**

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, జనవరి 19, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :**

రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, పాఠశాల భవనాల్లో ఇప్పటికే నిర్మించిన టాయిలెట్లను వెంటనే వాడుక లోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల వారీగా సర్వే నిర్వహించి పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు.మైనర్ రిపేర్ల కోసం చెక్‌లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ముందస్తు సర్వే నిర్వహించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మంజూరులు వేగంగా అందించాలని, ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలలు,అంగన్వాడి భవనాలకు సంబంధించిన టాయిలెట్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, మైనర్ రిపేర్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన టాయిలెట్లను 100 శాతం వాడుకలోకి తీసుకురావాలని, అందుకు అవసరమైన నీటి సరఫరా తప్పనిసరిగా కల్పించాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద చెల్లించాల్సిన కూలీ డబ్బులను వెంటనే అందించాలని అన్నారు .అలాగే మహిళా సంఘాల భవనాలకు సంబంధించిన పూర్తి వివరాలను వచ్చే శుక్రవారం లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ఎంపీడీవోలు కలిసి గ్రామాలలో జాయింట్ పరిశీలనలు నిర్వహించి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని, పాఠశాలల్లో వాడుకలో లేని టాయిలెట్ల వివరాలు, స్కావెంజర్ హాజరు వివరాలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జడ్పీ సీఈఓ మరియు జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, పీడీ డీఆర్డీఓ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.



## మామిడిలో పూత, కాయ దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవాలి

**– ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్**



**హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి) జనవరి 19**

హవేలీఘనాపూర్ మండలంలోని ఫరీద్పూర్ గ్రామంలో రైతుల పలు మామిడి తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పోతదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ..మామిడిలో పూత, కాయ ఎదుగుదలకు తక్కువ వర్షపాతం తక్కువ తేమ అవసరం. వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, గాలి, సూర్యరశ్మి మామిడి చెట్లను వివిధ దశలలో ప్రభావితం చేస్తాయి. పంట పెరుగుదల, ఉత్పాదకతలో ఇవి ప్రధానపాత్ర పోషించి పంట ఉత్పత్తిని నిర్ణయిస్తాయి. మామిడి పండించే అన్నిప్రాంతాలలో పూత, కాయ ఎదుగుదల, రుచి అనేవి ముఖ్యంగా వాతావరణంపై ఆధారపడి ఉంటాయి. మామిడి పూతసమయంలో వర్షపాతం చాలా కీలకం. మామిడి పండు పెరుగుదల, అభివృద్ధికి నెలవారి వార్షిక వర్షపాతం చాలా ముఖ్యమైనది. సాధారణంగా మామిడి లో పూత డిసెంబర్ రెండవ వారం నుండి జనవరి మొదటి వారంలోపు ప్రారంభమవుతుంది. ఉష్ణోగ్రత పెరుగు తున్న కొద్దీఆలస్యంగా పూతకు వచ్చిన కొమ్మల్లో మగపుష్పాలు అధికంగా ఏర్పడతాయి. 14 కంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడుపూత ఆలస్యంగా వస్తాయి. పూతకు రాని తోటల్లో, తేలికపాటి తడులు ఇచ్చినట్లయితే పూమొగ్గలు విచ్చుకొని పుష్పగుచ్చాలు ఏర్పడతాయి. పూమొగ్గలువిచ్చుకొని పుష్ప గుచ్చాలు ఏర్పడతాయి. పూమొగ్గలు పిందెగా మారుతున్న దశలో చెట్లకు నీరు ఇవ్వడం మొదలుపెట్టి, ఎరువులు వేసుకొని క్రమం తప్పకుండా నీరు ఇచ్చినట్లయితే త్వరగా పిందె కదుతుంది, కట్టిన పిందె రాలిపోకుండా కాపాడుకోవచ్చు. రాత్రి ఉష్ణోగ్రత 10డీజ కంటే తక్కువ ఉంటే, గాలిలో తేమ ఎక్కువ ఉన్నా కూడా పూతపై ప్రభావం చూపిస్తుంది, రాత్రి ఉష్ణోగ్రత 15 డీజ కంటే ఎక్కువ ఉన్న పగటి ఉష్ణోగ్రత 25–30 డీజ ఉన్న యెడల పుష్పాలు పగిలి పిందెలుగా మారతాయి. ఉష్ణోగ్రతలో వ్యత్యాసం, గాలిలో తేమ ఎక్కువగా ఉండుట వలన, అసమాన వర్షపాతం మరియు వాతావరణం పూత రావడంపై ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా వాతావరణ పరిస్థితులలో పూత ఆధారపడి ఉంటుంది. రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు, తగు జాగ్రత్తలు పాటిస్తూ మంచి దిగుబడులు సాధించవచ్చు. 1. పూత మెరుగుపరచడానికి చీడ పీడల నివారణ, 2. పొటాషియం నైట్రేట్ పిచికారి చేయడం, 3. పలుచగా నీటి తడులను ఇవ్వడం 4. పిందె కట్టడాన్ని మెరుగుపరచడానికి 13–0–45 ఏ10 గ్రా లేదా 0–52–34 (మోనో పొటాషియం ఫాస్ఫేట్) ఏ10 గ్రా/ లీ + బోరాన్ ఏ 1.25 గ్రా/లీ. పిచికారీ చేయాలి. 5. పూత మరియు పిందె రాలడాన్ని నియంత్రించడానికి ప్లానోఫిక్స్ ఏ 4.5 మి.లీ/25 లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలనీ వ్యవసాయ అధికారి ప్రతాప్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి రచన, రైతులు తదితరులు ఉన్నారు.

# ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తాం

మెదక్ పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారనీ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విమర్శించారు. సోమవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో రూ 90 లక్షల వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశా రు.అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ లో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తుందన్నా రు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ దూసుకుపోతుంద న్నారు. ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తామ న్నారు. అధికారంలోకి వచ్చినా రెండేళ్ల లో రూ 140 కోట్ల తో అభివృద్ధి పనులు చేశామని, మరో రూ 100 కోట్ల అభివృద్ధి నిధులు సిద్దంగా ఉన్నాయన్నారు. ఆరు నెలల్లో పనులు చేసి చూపిస్తామన్నా రు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపిస్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మభ్య పెట్టారని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి మోసం చేస్తుందుకు వస్తున్నారని, వారి మోసాలకు లొంగకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చా రు. పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామన్నా రు. పదేళ్లలో ఇళ్ళు లేని పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేరని, తాము అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామన్నారు. బిఆర్ఎస్ సర్కార్ విద్య, వైద్యాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. అత్యాధునిక హంగులతో రామాయంపేటలో రూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామన్నారు.తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన ఏడు పాయలకు రూ 30 కోట్లు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చి కి రూ 33 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని, పనులు కూడా జరుగుతున్నాయన్నారు. తమ అభివృద్ధి చూసి వచ్చే ఎన్నికల్లో తాము అడగకుండానే ఓట్లు వేస్తారన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సునీత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, పోచేందర్,జ్యోతి,గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

**సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 11మంది లబ్ధిదారులకు సుమారు రూ 5 లక్షల విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేదల వైద్యం కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పట్టణ మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్,బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్,గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్,హరిత నర్సింగ్ రావ్, గాడి రమేష్, గూడూరి ఆంజనేయులు గౌడ్, పోచేందర్,జ్యోతి,గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పాలన పై పట్టు సాధించాలి

- నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి
- పల్లెలో సుపరిపాలన బాటలు దిశగా అడుగులు
- పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలి
- నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం





**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 19:**


మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట, నర్సింగి, మెదక్ , హవేలీఘనాపూర్ (4 ) మండలం లోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతు ందని ఈ శిక్షణ కార్యక్రమం లో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి, విపత్తుల సమయంలో సర్పంచ్ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామ పంచాయతీల నిర్మాణం తదితర అంశాల పై సర్పంచ్ల బాధ్యతల పై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టంలోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదల కు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు. మానవత్వ కోణంలో పనిచేయాలనీ సూచిస్తు డిజిటల్ గవర్నెన్స్ కి దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు. గ్రామ ఓట్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు అతీతం గా ఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ,నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుం దని గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతా వరణం అని వివరించారు.గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి – చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు వార్డులలో ఓటు వేసిన వారిని. ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు.కుల ,మత జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కుల నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్లదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. వివిధ శాఖలతో సమన్వయం చేసు కొని, రోడ్ల నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తుమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జరగడం గ్రామాల్లో రాజకీయాలు ,గ్రూప్ తగాదాలు లేకుండా చూడడమే అన్నారు చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి,సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, వర్షాకాలంలో నీటి నిల్వ తొలగి ంపు, సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాల న్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ రాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్,డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాస రావు, మాస్టర్ ట్రైనర్ లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోద్దీన్, తిరుపతి రెడ్డి, మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్లు పంచా యతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు

- వెల్దుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 19**

పొగాకు రహిత యువత ప్రచారంలో భాగంగా మెడికల్ డిపార్ట్మెంట్, మెదక్ సైకాలజిస్ట్ పి దుర్గ మరియు సోషల్ వర్కర్ సురేష్ కుమార్ లు సోమవారం వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యం లో విద్యార్థులకు పొగాకు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీలు, తంబాకు, సిగరెట్, జార్దా, గుట్కా, పాన్ మసాలా, గంజాయి వంటి మత్తు పదార్థాల విని యోగం వల్ల కలిగే ప్రమాదకర రోగాల పై





విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. నికోటిన్ వంటి మత్తు పదార్థాల వల్ల శరీరంలోని వివిధ భాగాలకు క్యాన్సర్ ఎలా వస్తుందో చార్టుల సహాయంతో సులభంగా వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారంపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఇంటి వద్ద తయారయ్యే పోషకాహారం తీసు కోవాలని, బయట జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. శరీర ఆరోగ్యంతో పాటు మత్తు పదార్థాల వల్ల మానసిక ఆరోగ్యం పై పడే ప్రభావాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు అర్చన, జయసుధ, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, శ్రీనివాసరావు, అమూల్య, సునీత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం ఎమ్మెల్యే ఎంపీ నిధులతోనే సాధ్యం గృహ జ్యోతితో ప్రజల కుటుంబాల్లో వెలుగులు మాజీ సర్పంచ్ తనయుడు బి శివ కుమార్

**నారాయణఖేడ్ జనవరి 19 (ప్రజా జ్యోతి)**

గ్రామ స్వరాజ్యం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ నిధులతోనే మయి కోడ్ గ్రామ అభివృద్ధి సాధ్యం అని గృహ జ్యోతితో ప్రజల కుటుంబా ల్లో వెలుగులు నింపుతుందని, మాజీ సర్పంచ్ తనయుడు బీరందర్ శివ కుమార్ సోమవారం తెలిపారు. సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మయి కోడ్ గ్రామంలో గృహ జ్యోతి లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ జీరో బిల్లుల లేఖలను మాజీ సర్పంచ్ రేవప్ప తనయులు బిరందార్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సేరి సంగన్న, గంగయ్య స్వామి, అశోక్ పాటిల్, మంత్రి అనంత్, పండరి పటేల్, నాగేందర్ రావు, గొండ్ల రాజు కుమార్, మాజీ సర్పంచ్ చంద్రకాంత్, శేరి మారుతీ, కరెంట్ లైన్మెన్ సుధాకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో నారాయణఖేడ్ మండలం చప్టా కే గ్రామంలో గృహజ్యోతి పథకానికి సంబంధించిన జీరో విద్యుత్



బిల్లుల లేఖలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 52,82,489 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లుల రూపంలో ప్రభుత్వం సుమారు రూ. 3,593 కోట్లను భరిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారుల పేరుతో వ్యక్తిగత లేఖలు రాయడం, అధికారులు, నాయకులు స్వయంగా ఇంటికి వెళ్లి అందజేయడం పట్ల వినియోగ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు ఎంత దగ్గరగా ఉన్నాయో ఈ చర్య స్పష్టం చేస్తోందని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతకు నిదర్శనమని వారు అభిప్రాయ పడుతున్నారు. డిప్యూటీ సీఎం పేరుతో లేఖలు అందుకోవడం పట్ల వినియోగదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు.

# పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

- స్పీడప్ గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరగాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట (ప్రజాజ్యోతి)జనవరి 19:**

పాపన్నపేట మండలం కొడపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిం చారు. విద్యార్థులతో మాట్లాడారు సేలబస్ ఎంత వరకు అయింది? ఎలా చదువుతున్నారు? హాజరు ఎలా ఉంది ? అని అడిగారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండి చదువుకోవాలని విద్యార్థు లకు సూచించారు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తు న్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని, విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు.



విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ సిద్ధిరామేశ్వర స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవానికి రండి

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత..



**హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి) జనవరి 19**

మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండల పరిధిలోని వాడి గ్రామం లో ఈనెల 30వ తేదీన శుక్రవారం రోజున నిర్వహించే శ్రీశ్రీశ్రీ పార్వతి సిద్ధిరామేశ్వర స్వామి వారి దేవాలయ దశమ వార్షికోత్స వానికి రావాల్సిందిగా మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి గారిని వారి నివాసం హైదరా బాద్ కొంపల్లిలో సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన శుభపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ దశమ వార్షికోత్సవానికి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ భక్త బృందం సభ్యులు మల్లయ్య, నర్సింలు, రాజులు, మహేందర్, దుర్గయ్య రవి తదితరులు ఉన్నారు.

## నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన

- గ్రామ సర్పంచ్ రాము యాదవ్



**మనోహరాబాద్, జనవరి 19 ( ప్రజా జ్యోతి)**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మహిళా సంఘం భవనానికి సోమవారం గ్రామ సర్పంచ్ రాము యాదవ్, శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో గ్రామపంచాయతీ భవనం మహిళ సంగం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ రాము యాదవ్ తెలిపారు. పంచాయతీ రాజ్ పేయి గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు రాధిక మధు యాదవ్, చాకలి సత్యనారాయణ, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా చూస్తాం

**– గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతాం సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ ఉప సర్పంచ్ అంబోజీ**



**నారాయణఖేడ్ జనవరి 19 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం తొర్నల్ గ్రామంలో ఎండా కాలంలో నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తతో నీటి అవసరాన్ని తీర్చేందుకు నూతన సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ అంబోజి సంయుక్తంగా బోర్ మోటార్‌ను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ సంగమేష్ పటేల్ తొర్నల్ గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన బోర్ మోటార్ ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచు కుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన నూతన గ్రామ సర్పంచ్ సంగమేష్ పటేల్ కు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ చొరవకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, హాపెజ్, మెట్టు నర్సింలు, లాలప్ప, నీజెంద ర్ రెడ్డి, రాజు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వార ఉత్సవాలు భాగంగా కల్హేర్ జాతియ రహదారి 161 అవగాహన సదస్సు

**– ఏ. రవి గౌడ్. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్**



**కల్హేర్ 19 జనవరి ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ జాతీయ రహదారి పై 161 గల బాచేపల్లి నుంచు మాసన్పలి వరకు గల హైవే పై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్సు ను గుర్తించి ప్రమాదాలు జరుగుతున్న తీరు, వాటిని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, రాంగ్ రూట్ డ్రైవింగ్, మైనర్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్&డ్రైవ్,సీట్ బెల్టు పెట్టు కుని డ్రైవింగ్ చేయడం,జంక్షన్ దగ్గర రోడ్ క్రాసింగ్ చేయకుండా రోడ్డు భద్రతా అనేది అందరూ సామాజిక భాధ్యత అనుకోని రోడ్డు ప్రమాదాలను నివారించాలని ప్రజలను కోరుకుంటున్నాము.

## ఆయిల్ పామ్ సాగుతో ప్రాముఖ్యత సాగు వివరాలు లాభాల పై వివరణ సదస్సు ఏడీఏ నూతన్ కుమార్



**కల్హేర్. 19. జనవరి ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని.కృష్ణాపూర్ గ్రామంలో రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని నారాయణఖేడ్ ఏడీఏ నూతన్ కుమార్ కోరారు. రైతు ఫామ్ నిర్వహించిన రైతు సోదరులకు అన్ని రకాల చీడపురుగుల నివారణ ఆయిల్ ఫామ్ చెట్లను ఎలా పెంచాలి వాటి ఎదుగుదల కు కావాల్సిన సేంద్రియ ఎరువుల వాడకం ఏ కాలంలో ఎలా స్పందిం చాలి అని తర్ఫీదు పై రైతులకు అవగాహన కల్పించారు. సోమ వారం కృష్ణాపూర్లో నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. సాగు విషయంలో వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.ఓ.వెంకటేశం, ఏ.ఈ.ఓ కృష్ణవేణి. స్థానిక రైతులు ప్రజాప్రతినిలో పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా నివారణ టీకాలు వేయించాలి

**– జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య**





**కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 19:**

పశువులకు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని మెదక్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య అన్నారు. సోమవారం నాడుమండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో పశువైద్య శిభిరం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజన్ వ్యాధులు రాకుండా వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు. ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించు కోవాలని కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం వలన మేలు జాతి దుడలు జన్మిస్తాయని అన్నారు. రంగంపేట పశువైద్యధికారి డాక్టర్ ప్రియాంక పశువులను పరిశీలించి మందులు ఇవ్వడం జరిగింది లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు మానయ్య, శ్రీకాంత్, ప్రవీణ్, విజయ్ కుమార్ సిబ్బంది నరేష్, గ్రామ ఉపసర్పంచ్ ఆరే రవీందర్, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో అజ్ఞానం నుంచి ఆత్మజ్ఞానం

**– డాక్టర్, సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్**

**– ప్రారంభమైన రాజ్యశ్యామల ఉత్సవాలు**





**సంగారెడ్డి, జనవరి 19, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి, :-**

రాజశ్యామల దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, అంతరంగ శుద్ధిని ప్రసాదించే మహత్తర సాధన కాలమని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ శ్రీ శ్రీ శ్రీ 1008 సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి పోతిరెడ్డి పల్లి క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో రాజ శ్యామల దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. గణపతి పూజ, గోపూజ, మరకత లింగ పూజ, రుద్రాభిషేకం, లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన తో పాటు దేవి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ చండీ హోమాలు లోక కళ్యాణానికి తోడ్పడతాయని వివరించారు. ప్రతి మానవుడు అనుసరిం చవలసిన ధర్మాలను క్షుణ్ణంగా వివరించారు. సత్య ధర్మ పరాయణులై అందరూ మెలగాలన్నారు నవరాత్రులలో ప్రతి రోజూ చేసే పూజలు, పారాయణాలు, హోమాల ద్వారా మనలోని అజ్ఞానం తొలగి ఆత్మ జ్ఞానం ప్రకాశిస్తుం దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి పట్టణ ఉత్సవ కమిటీ సభ్యు లు మఠపతి వీరేశం, ఎం రాజేశ్వర్, ఏం బసవరాజ్, అశోక్ బాబు, వైద్యనాథ్, ప్రభాకర్ స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**– వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు**

**– న్యాయ విజ్ఞాన సదస్సులో ఏజీపీ శ్రీధర్ రెడ్డి**



**నర్సాపూర్ జనవరి 19 (ప్రజాజ్యోతి)**

బాల్య వివాహాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన శిక్షలు తప్పవని నర్సాపూర్ కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది ఏజీపీ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మండల న్యాయ సేవా అధికార కమిటీ ఆధ్వర్యంలో 'న్యాయ విజ్ఞాన సదస్సు' నిర్వహించారు. స్థానిక న్యాయ మూర్తి హేమలత ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీధర్ రెడ్డి, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి హాజరై మాట్లాడారు.. చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని, చిన్నారుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే మాదకద్రవ్యాలు,ఇతర చెడు అలవాట్లకు దూరం గా ఉండాలని, అంకితభావంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. సెల్ఫోన్లలో తెలియని లింకులు ఓపెన్ చేయడం వల్ల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యి సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జీవితం నాశనమై జైలు పాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏజీపీ పి.సుధాకర్, న్యాయవాది ప్రభు, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, శైలజ, లీగల్ సర్వీస్ సిబ్బంది అంజనేయులు, అరుణ, శ్రీనివాస్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు కోటేశ్వర్లు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**-వడ్డీ లేని రుణాలను చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ జనవరి 19 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళ ల కు కోటీశ్వరులను చేయాలని లక్ష్యంలో నారాయణఖేడ్ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను 3236700 రూపాయలచెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లడాక్టర్ పట్లోళ్ల సంజీవ



రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయాలని ఉద్దేశంలో మహిళలకు ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి మహిళలు ఆర్థికంగా బలపరచాలని తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు



మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ఉద్దేశంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గత పాలకుల పాపం ప్రజలకు పదేళ్ల కష్టాలు

**- ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామంలో కనిపిస్తాయి**
**- 10 సంవత్సరాలుగా డబ్బు సంపాదన చేసిన కేసీఆర్ ప్రభుత్వం**
**- మన ప్రభుత్వం నడవాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్కు ఓటెయ్యాలి**
**- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్**

**ప్రజాజ్యోతి రామాయంపేట జనవరి 19**

గతంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు పనులు చేయలేదని అందువల్ల ఎన్నో కష్టాలను ఎన్ పడ్డారని గత ప్రభుత్వ పాపం తెలంగాణ ప్రజలు కష్టాలు పడ్డారని మెదక్ ఎమ్మెల్యే ఆయన రామాయపేట పట్టణంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఏ మాత్రం అభివృద్ధి చేపట్టకపోవడం విచారకరం అన్నారు ప్రజల కష్టాలు పట్టించుకోక డబ్బు సంపాదించు కోవడం కోసమే గత ప్రభుత్వం పనిచేసింద న్నారు కానీ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇందిరా మైండ్లు ఇవ్వడం జరిగిందన్నారు గత పది



సంవత్సరాలలో గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇంద్ర మా ఇల్లు కనిపిస్తాయన్నారు గత ప్రభుత్వాన్ని డబుల్ బెడ్ రూమ్లు కూడా ఇవ్వకుండా పోయారన్నారు అభివృద్ధి పనుల ను చేపట్టిందన్నారు. అభివృద్ధి కోసమే రామాయంపేటకు తాను రావడం జరుగుతు ందన్నారు. పట్టణమంతా పది సంవత్సరాలు గా అంధకారంలో ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎమ్మెల్యేగా మొదట లైట్లు వేయించడం జరిగింది అన్నారు అంతేకాక ఎన్నో అభివృద్ధి పనులకు స్వీకారం చిట్టామన్నారు ప్రతి పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు వేయిం చడం జరుగు తుందన్నారు. ఇంకా మహిళల కోసం మహిళాశక్తి కోసం ఎంతో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. నన్ను ఆశీర్వదిం చినట్లే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థుల కు ఓట్లు వేసి గెలిపించాలన్నారు తనతో పనులు జరగాలంటే తన తర్వాత కూడా నాయకత్వం అధికారంలో ఉండాల న్నారు. అందుకే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించాలని రామాయంపేట బైపాస్ రోడ్డు పక్కన 25ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ను 200 కోట్లతో నిర్మించడం జరుగుతు ందన్నారు. ఎక్కడికో దూరంగా పోయి మీ పిల్లలు దూనం పోకుండా మీ కళ్ళముందే పెద్ద పెద్ద చదువులు చదువుతారని ఆయన అన్నారు ఆయనఈ కార్యక్రమంలో కోరారు. రామాయంపేట మున్సిపాలిటీ ఇందిరా మహిళా శక్తి కార్య క్రమంలో 211 స్వయం సేవక సంఘాలకు ఒక కోటి 9, 53 వేల రూపాయల తిరిగి వచ్చిన వడ్డీ స్వయం సేవకా సంఘాలకు అందజేశారు. ఈ కార్య క్రమంలో రమేష్ రెడ్డి జవాద నాగరాజు దేమి యాదగిరి అల్లాడి వెంకటేశం చింతల స్వామి మున్సిపల్ కమిషనర్ దేవేందర్ మహిళా సంఘాల సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి అభివృద్ధి మున్సిపాలిటీలో గతంలో మేము పెట్టిన డబ్బులే

**- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కృషితో తెచ్చిన డబ్బులతోనే నేటి అభివృద్ధి,**
**- తెచ్చామని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే**
**- మున్సిపల్ మాజీ చైర్మన్, పల్లె జితేందర్ గౌడ్**

**ప్రజాజ్యోతి రామయంపేట్ జనవరి 19**

నేడు మున్సిపాలిటీ రామాయంపేటలో జరుగుతున్న అభివృద్ధికి కావలసిన నిధులు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కృషితో మున్సిపాలిటీ రామాయంపేటకు వచ్చినవని మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అన్నారు బిఆర్ఎస్ కార్యాలయం రామాయం పేటలోమాట్లాడుతూ రామాయంపేట పట్టణ



ంలో రోడ్లు లైట్లు మేము మంజూరు చేసిన నిధులతో వేశామని కాంగ్రెస్ నాయకులు చెప్పున్నది పచ్చి అబద్ధం అన్నారు టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కృషితో కెసిఆర్ ప్రభుత్వం నుండి తెచ్చినవే అని అన్నారు. నేడు రెండు సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కానీ స్థానిక ఎమ్మెల్యే నాయకుల ద్వారా కానీ ఎలాంటి అభివృద్ధి నిధులు రాలేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులకు గత ప్రభుత్వపు నిధులేనని ఆయన అన్నారు. మున్సిపాలిటీలో కమిషనర్ పరిశుభ్రత సామాగ్రి లో అవినీతితో రెండు కోట్లకు పైగా స్వాహా చేశాడని అన్నారు ఈ విషయాలపై దేనికైనా సిద్ధమని ఆయన ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ బాజచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కీలక పరీక్షల షెడ్యూల్ విడుదల

**- కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 19**



వెల్దుర్తి శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవరి 21న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసు లు వెల్లడిం చారు. అదే విధంగా జనవరి 22, 2026న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష జరగనుందని తెలిపారు. జనవరి 23, 2026న ఉదయం 11 గంటలకు కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు తప్ప కుండా హాజరుకావాలని కోరారు. అదే రోజు (23-01-2026) ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రీ ఫైనల్ తెలుగు పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే నైతిక మానవీయ విలువలు పరీక్ష రాయని విద్యార్థుల కోసం ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక పరీక్షను నిర్వహించ నున్నట్లు తెలిపారు. సంబంధిత విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. జనవరి 24, 2026న ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పర్యా వరణ విద్య పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని తెలిపారు. విద్యార్థులందరూ ఉదయం 9 గంటలలోపు కళాశాల కు చేరుకోవాలని సూచించారు. అదే విధంగా జనవరి 27 నుంచి 31,2026 వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# బస్సు ఢీకొని తీవ్ర యువతికి గాయాలు..




**కల్హేర్. 19.జనవరి ప్రజాజ్యోతి..**

కల్హేర్ మండలం మహదేవపల్లి 'X' రోడ్డు వద్ద హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. సమీపంలో ని బంధువుల ఇంటికి వెళ్తున్న మాసన్పల్లికి చెందిన యువతిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రమాదంపై వెంటనే స్పందించిన ఎస్సై రవి గౌడ్ జాతీయ రహదారి సిబ్బందితో సహకారంతో గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయానికి స్పందించిన పోలీసుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.. హైదరాబాద్ వీపుకు చెందిన బస్సును స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఉంచడం జరిగింది. ప్రమాదము పై దర్యాప్తు మరియు విచారణ చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

- బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ రేవరమాకాంత్ రెడ్డి చేయూత



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 19:**

మెదక్ జిల్లా, శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో నివాసముంటున్న నింగరబోయిన శేఖర్ గృహంలో ఇటీవల కరెంటుతో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో (పూరి గుడిసె) ఇంటిలోని వస్తువులు పూర్తిగా దగ్ధమై బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంది. ఈ విషయం స్థానికుల ద్వారా శివ్వంపేట మండల మాజీ వైస్ ఎంపీపీ రేవరమాకాంత్ రెడ్డి దృష్టికి చేరింది. సమాచారం అందుకున్న వెంటనే ఆయన సంఘటన స్థలాన్ని సందర్శించి అగ్నిప్రమాదానికి గురైన గృహాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబ పరిస్థితిని గమనించిన రేవరమా కాంత్ రెడ్డి తన సొంత నిధుల నుండి 10,000/-లను తక్షణ ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ సర్పంచ్ నింగరబోయిన రాములు, ఉప సర్పంచ్ సారా శేఖర్ గౌడ్, శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దంతాన్ వల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 19:**

శివ్వంపేట మండలం దంతాన్ వల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సర్పంచ్ గజేంద్రుల మమత నర్సింలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, రుచి, పరిమాణం పై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న సర్పంచ్ గాజేంద్రుల మమత నర్సింలు భోజనం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం చదువుకు మధ్యాహ్న భోజన పథకం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో సురక్షితమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించడంతో పాటు విద్యార్థుల హాజరు పెరగడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# శివ్వంపేట మండలంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం

- పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలి
- శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 19:**

శివ్వంపేట మండలంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడకంచి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతురి రమేష్, అల్లిపూర్



శ్రీనివాస్, వెంకటరెడ్డి రాజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పాండియా నాయక్, యాదవ్ నరసింహ చారి, కృష్ణ, చిన్న వెంకటేష్, లింగోజిగూడ సత్య, ప్రవీణ్, రమేష్ నాయక్, మాన్సింగ్ నాయక్, కన్య మహేష్, శ్రీకాంత్, రాజు, వెంకటేష్, శంకర్ గౌడ్, అశోక్, కందికొండ అశోక్ రెడ్డి, రాజశేఖర్, అంజిరెడ్డి, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, ప్రహ్లాచారి, తిమ్మాపూర్ కృష్ణస్వామి, నర్సింలు, మల్లేష్, జగన్, రాజు నాయక్, సత్యనారాయణ, వినోద్, దత్తు, గణ నాయక్, మాన్సింగ్, శ్రీనివాస్ తదితర గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- సిఐ రేణుక రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 19:**

అల్లాదుర్గం వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని నివారించాలని సీఐ రేణుక రెడ్డి ఎస్ఐ శంకర్ లు అన్నారు. మండల పరిధిలోని ముసలాపూర్ 161 జాతీయ రహదారిపై వాహనదారులకు, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రతా పై అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్రదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులు ఇతర వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. భద్రత నియమాలు పాటిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని, అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపరాదని, 18 ఏళ్లు నిండిన



ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు రోడ్డుపైకి రావాలన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించ రాదని, సైబర్ నేరాల వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో NH 161 సిబ్బంది అశోక్ అనిల్, రాములు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర నవ నాథ్ ఉత్సవాల నిర్వహణ. దోసిల్ల కిషన్ రావు

**కల్హేర్ 19 జనవరి ప్రజాజ్యోతి.**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన ప్రముఖ శివ శంకర ఆరాధ్యుడైన దోసిల కిషన్ రావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కామారెడ్డి జిల్లాలోని చిన్న చిన్న కోడబగల్. గ్రామం సరిహద్దులు పెద్ద గుట్టపై నెలకొన్న శ్రీరామలింగేశ్వర శివలింగాన్ని భక్తులు తమ ఆరాధ దైవం కొలుస్తూ దీవెనలు పొందుతున్నారు అట్టి స్వామి వారి యొక్క నవనాథ అభిషేక ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ శంకర ప్రసన్న శ్రీరామలింగేశ్వర గుట్టపైన శ్రీ నవనాథ ఉత్సవము వందే శంభుము మాపతిం మరగురుం వందే జగత్కారుం వందే పన్నగ భూషణం మృగధరం వందే పశూనాం పతిమ్ వందే సూర్యశశాంకవహి నయనం వందే ముకుందప్రియం వందే భక్తజనాశ్రయం చ వరదం వందే శివం శంకరం. భక్తి తత్పరులారా! ఉద్ధరికెడు నీళ్లు పోస్తే ఉబ్బితబ్బియి, చికెడు భస్మం పూస్తే విదానందభరితుడై, తుమ్మిపూలు వెత్తిన పెడితే తృప్తిపడి, సూరెడు దళాన్ని అలంకరిస్తే మురిసిపోయే భక్తసులభుడు, భోళా శంకరుడు. భోళా శంకరుని సేవలో ప్రతి సంవత్సరం వలనే ఈ సంవత్సరం స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవర మాఘ శు॥ పాడ్యమి తేది 19-1-2026 సోమవారం మొదలుకొని మాఘ శు॥ తదియ తేది 21-1-2026 బుధవారం వరకు చిన్నకొడప్ గల్ శ్రీ రామలింగేశ్వర గుట్టపైన శ్రీ నవనాథ ఉత్సవం జరుపబడును. నిత్య కార్యక్రమముల మాఘ శువ 1 : ఉవ 11-00 గంవల నుండి ఏకాదశ రుద్రాభిషేకం సోమవారం : సా॥ 6-00 గవల నుండి 7-00 గంవల వరకు తేది 19-1-2026 : మంగళహారతి, మంత్రపువ్వం మాఘ శువ 2 : ఉవ 10-00 గంవల నుండి 108 కలశాలతో మంగళవారం : సామూహిక అష్టోత్తర కలశా ఏకాదశ రుద్రాభిషేకం ఫిబ్రవరి 20-1-2026 : 11-00 5 సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం మరియు శ్రీ రుక్మిణి పాండురంగస్వామికి సహస్ర తులసి అర్చన జరుపబడును. సావ 6-30 నుండి 8-00గంవల వరకు సహస్ర జ్యోతిర్లింగా ర్చన (సహస్ర దీపార్చన) రాత్రి గం॥ 10-30నివల నుండి కల్హేర్ ఇతర గ్రామాల వారి భజన మండలి బృందాల వారిచే హరినామ సంకీర్తనలు జరుగును. మాఘ శు॥ 3 : 10-002501) బుధవారం:



ఏకాదశ రుద్రాభిషేకం, మంగళ హారతి తేది 21-1- 2026: ఉవ 11-00 నుండి సామూహిక లక్షబిల్వా దలార్చన: ఫిబ్రవరి 1-002501 25008 శ్రీ వైకుంఠ దత్తు మహారాజు. తాదలాపూర్ గారిచే హరికథ (కాల కీర్తన) మరియు భజన బృందముల వారిచే గోపాలకాల (ఉట్టికొట్టుట) జరుగును. తరువాత తీర్థ ప్రసాదములు వినయోగించుట. భక్తాగ్రేసులారా: ఇట్టి సేవలో తన, మన పూర్వకముగా పాల్గొని తీర్థప్రసాదములు స్వాకరించి స్వామిదర్శన భాగ్యము పొంది స్వామి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన, "పై కార్యక్రమములు ఆలయపూజారి శ్రీ జ్యోషి శ్యామ్ సుందర్ శర్మ గారి పర్యవేక్షణలో జరుపబడును. కావున భక్తులు సమయానికి ముందు వచ్చి సేవలో పాల్గొని సేవా కార్యక్రమములు దిగ్విజయము చేసి స్వామి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన. గమనిక : శ్రీ సత్యనారాయణ వ్రతం, సహస్రదీపార్చన మరియు భిల్వదలార్చన చేయువారికి పూజ సామాగ్రి కార్య నిర్వాహకులు ఉచితంగా ఏర్పాటు చేయగలరు. కార్యస్థలము : శ్రీ రామలింగేశ్వర గుట్టపైన గ్రామం చిన్న కొడప్ గల్, మం॥ పిట్లం, కామారెడ్డి జిల్లా, అందరూ ఆహ్వానితులేలి ప్రతి రోజు అన్నప్రసాదము శ్రీ రామలింగేశ్వర సేవలో దోసిలా కిషన్ రావు మరియు భక్తమండలి కల్హేర్, మండ కల్హేర్, సంగారెడ్డి జిల్లా. చిరునామా: 9703038927 మెరుపు "దానం చేయడానికే ధనాన్ని సంపాదించు"